Contributor: Rajeshwari P Garu

# శనివారం -శని త్రయోదశి

శ్లోకం:

ఓం నీలాంజన సమాభాసం | రవి పుత్రం యమాగ్రజం||

ఛాయామార్తాండ సంభూతం | తం నమామి శనైశ్చరమ్ ||

నువ్వులు ,నువ్వులనునెతో అభిషేకం, మరియు 108 సార్లు ప్రదక్షిణ చేయండి

శని త్రయోదశి

జ్యోతిష్య శాస్త్రంరీత్యా శని శనివారానికి అధిపతి.

ఏ వ్యక్తికైనా పూర్వజన్మ సుకృత, దుష్కృత ఫలితాలను ప్రదానం చేసే అధికారం శనిది. ఆధ్యాత్మిక జ్యోతిష్యం లో శనిని పూర్వజన్మలోని సంచిత కర్మలకు అధిష్టాత గా చెప్పబడింది.

శని దశల్లో వ్యక్తికి పూర్వజన్మలోని దుష్కర్మలకు సైతం దండన లభిస్తుంది. భౌతిక దృష్టి లో శని క్రూరుడుగా కనపడినా వాస్తవానికి అగ్ని పరీక్షకు గురి చేసి వ్యక్తిని సత్కర్మల వైపు మళ్ళిస్తాడు.

శాసనం లో శని దండనాధికారి. శని మనం చేసిన దుష్కర్మాలకే దండన విధిస్తాడు నిష్పక్షపాతం గా ఉన్న న్యాయాధిపతి లా శని దండన విధిస్తాడు.శనివారానికి స్థితి కారకుడైన శ్రీమన్నారాయణుడు అధిపతి ,త్రయోదశి కి అధిపతి కామదేవుడు. అంటే శివుడు. అలా శివకేశవుల క్రియలకు శని అధిపతి అయ్యాడు. అందుకే శనిత్రయోదశి శని కి ఇష్టమైన రోజు. త్రయోదశి తిథి శివుడికి ఎంతో ప్రీతికరమైనది. క్షీరసాగర మదనం జరిగి అమృతం ఉద్భవించిన తరువాత, హాలాహలాని దిగమింగి తన కంఠం లో దాచుకొని లోకాలను కాపాడిన శివుడికి కృతజ్ఞతలు చెప్పడానికి

Copyright @ gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

దేవతలందరూ ఆయన వద్దకు వెళ్ళినది ఈ త్రయోదశి తిథి నాడే అని పురాణాల ద్వారా తెలుస్తుంది. ఆ సమయం లో శివుడు , మన గణాల ప్రకారం 2 గంటల 24 నిమిషాల పాటు ఆనంద తాండవం చేస్తాడంట. ఆ శివ తాండవాన్ని దేవతలందరూ పరవశించి చూస్తూ ఆనందించారని చెప్పబడింది. ఆ తాండవం చేసిన సమయమే ప్రదోషం. ప్రదోషమంటే మునిమాపు వేళ "దోషం" అంటే రాత్రి అని అర్ధం చంద్రున్ని దోషాకరుడు అని అంటారు, రాత్రికి కారణమయ్యేవాడనే అర్ధం ప్రదోషమంటే దోష ప్రారంభకాలం అంటే రాత్రి ప్రారంభ సమయం.ప్రదోష కాలం లో చేసే పూజాపునస్కారాలు దానధర్మాలు మామూలు సమయం లో చేసే వాటికంటే అధిక శుభఫలితాలనిస్తాయి, అలాగే ఈ సమయం లో చేసే పాపాలు కూడా అధిక చెడు ఫలితాలనిస్తాయి.

శని త్రయోదశి ప్రదోషసమయాన శివుడికి అభిషేకం చేయడం చాల విశేషం గా లాబిస్తుంది. ఈ సమయం లో శివుడికి చేసే పూజలు అత్యంత ఫలితాలనిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి. జాతక రీత్యా శని బాగాలేని వారు,శని దశ అంతర్దశలు జరుగుతున్న వారు.ఏలిననాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని వలన పీడింప బడుతున్నారో అటువంటి వారు ఈ రోజు శని పరిహారాలు అంటే నువ్వుల నూనె తో శని కి అభిషేకం చేయడం, ఉపవాసం ఉండడం, రావి చెట్టు కి ప్రదక్షిణాలు చేసి ఆవ నూనె తో దీపం పెట్టడం, నువ్వుల నూనె లో ముఖం చూసుకొని ఆ నూనె ని దానం చేయడం. నల్ల కాకి కి అన్నం పెట్టడం,నల్ల కుక్కకి అన్నం పెట్టడం, నల్లని గొడుగు, నల్లని వస్త్రాలు, తోలు వస్తువులు,నవధాన్యాలు, ఇనుము దానం చేయడం మంచిది.



Copyright @ gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

ఈ విధం గా శని ని పూజించి ఆరాదిస్తే బద్ధకం, చెడు ఆలోచనలు, రోగాలు, అపమృత్యు దోషము, దారిద్ర్యం తొలగుతాయి. వృత్తిపరమైన సమస్యలు, వివాహం లో ఆటంకాలు, శత్రు భయం,కోర్టు సమస్యలలో ఉన్న వారి సమస్యలు కూడా తొలగుతాయి.




**శనీశ్వర స్తోత్రం**

నీలాంజన సమాభాసం

రవి పుత్రం యమాగ్రజం

ఛాయా మార్తాండ సంభూతం

తమ్ నమామి శనైశ్చరమ్ (108 సార్లు)

ప్రదక్షిణ చేసి తరువాత కాళ్లు కడుక్కొని ఈశ్వర దర్శనం

కానీ అభిషేకం చేయండితప్పక హనుమంతుని ఆలయాన్ని

దర్శించి హనుమాన్ దర్శనం హనుమంతునికి కూడా

108 ప్రదక్షిణలు చేయండి .

అందువల్ల ఏలినాటి శని ప్రభావం ఉపశమనం

కలిగి మీకు మనశ్శాంతి సౌఖ్యం లభిస్తాయి కార్య విజయం కలుగుతుంది

Copyright @ gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose